# నోవహువలె తనతో నడిచే వారందరిని దేవుడు రక్షిస్తాడు

## పిల్లలకు బోధించేవారు S1b చదివి అధ్యయనం చేయాలి.

**ప్రార్థన :** "ఓ దేవా మా రక్షకా, మేము ఎవరికైతే నీ సువార్తనందిస్తామో వారందరినీ రక్షించు. యేసు తిరిగి వచ్చి మమ్మల్ని మరణం నుండి రక్షిస్తాడని ఎదురు చూస్తుండగా మమ్మల్ని ప్రతి కీడు నుండి కాపాడు.

1. **తాము పొందిన రక్షణను అనుభవించడానికి మరియు పాపులను రక్షకుని వద్దకు నడిపించడానికి మీ మందను సిద్ధపర్చండి.**


**నేపథ్యం : ఆదికాండం 6:5–9:19** లోని వాక్యభాగం చదివి నోవహు కథను తెలుసుకొండి.

**ఆది.కా.6:5–13లో** దేవుడు తాను సృష్టించిన మానవాళిని ఎందుకు నాశనం చేశాడో తెలుసుకొండి.

**ఆది.కా.6:8–9** చదివి నోవహు కుటుంబాన్ని దేవుడెందుకు రక్షించాడో తెలుసుకొండి.

**ఆది.కా.6:13–22** చదివి, మహాజలప్రళయంనుండి దేవుడు నోవహును అతని కుటుంబాన్ని ఏవిధంగా రక్షించాడో కనుక్కోండి.

*(జవాబులు : నోవహు ఒక పెద్ద ఓడను నిర్మించాడు అతడు మరియు అతని కుటుంబం ఆ ఓడలోకి ప్రవేశించారు కాబట్టి నీటిలో మునిగిపోలేదు. హెబ్రీ భాషలో ఓడ అంటే "ఒక పెద్ద పెట్టె అని అర్థం. నిజానికి నోవహు తయారుచేసిన ఓడ కూడా ఒక పెద్ద పెట్టెవంటిదే కాని నీటి మీద ఒక పడవలా తేలియాడేది.)*



అన్ని జనాంగాలకు ఏ విషయాలు ప్రకటించమని పునరుత్థానుడైన యేసు మనతో చెప్పాడో ఆ మూడు విషయాలు లూకా 24:46–48లో కనుగొనండి.

*(జవాబు : యేసు మరణం, ఆయన పునరుత్థానం, మరియు పశ్చాత్తాపపడే వారందరికి దేవుడిచ్చే పాపక్షమాపణ)*

మనలను రక్షించడానికి యేసు చేసిన రెండు గొప్ప పనులను లూకా 24:46లో చూడండి.

*(జవాబు : 1. ఆయన రక్తం చిందించబడినందున దేవుడు మన పాపాలు క్షమిస్తాడు. 1 యోహాను 1:7, 2. తన పునరుత్థానం ద్వారా ఆయన మనకు నూతనమైన, పవిత్రమైన శాశ్వత జీవాన్ని ఇస్తాడు రోమా 6:3–14)*

**1) ఎఫెసి 2:6లో** మనం ఎవరి యందు పరలోకానికి ఎత్తబడ్డామో కనుక్కోండి. **2) 1 కొరింథి 12:1–13లో** యేసు యొక్క శాశ్వత శరీరంలో మనలనెవరు ఉంచుతారో కనుక్కోండి. **3) 1 కొరింథి 15:21–23లో** మన పునరుత్థానం ఎవరి ద్వారా వస్తుందో తెలుసుకొండి. **4) రోమా 6:3–14లో** మనం పరిశుద్ధమైన నూతన జీవంతో తిరిగి జన్మించునట్లు దేని విషయమై మరణించాలో తెలుసుకోండి. **5) 1 పేతురు 3:18–22లో** నోవహు ఓడ పునరుత్థానం చెందిన యేసు శరీరాన్ని ఏ విధంగా పోలి ఉందో చూడండి.

*(జవాబు : 1) క్రీస్తు 2) పరిశుద్ధాత్ముడు 3) యేసు 4) పాపము 5) నోవహు తయారు చేసిన అతిపెద్ద ఓడ పునరుత్థానం చెందిన యేసు శరీరాన్ని పోలి ఉంది. ఎలాగంటే దేవునితో నడిచేవారు మరణాన్ని తప్పించుకోవడానికి క్రీస్తువలె ఓడ కూడా ఒక సాధనంగా పనిచేసింది. మనం క్రీస్తులో, ఆయన శాశ్వతమైన శరీరంతోపాటు లేపబడి నూతనమైన, పవిత్రమైన నిత్యజీవంలోకి ప్రవేశిస్తాము. యేసే మన ఓడ)*

**1 పేతురు 3:21లో** బాప్తీస్మమును గూర్చి పేతురు స్పష్టం చేసిన రెండు విషయాలను గమనించండి.

*(జవాబు : శరీరాన్ని నీటితో కడగడం. 2) శుభ్రమైన లేదా పవిత్రమైన మనస్సాక్షి)*

బాప్తీస్మంలోని రెండు అంశాలలో ఏది రక్షణకు దారి తీస్తుంది? భౌతికంగా నీటితో కడగడమా లేక దేవుని ద్వారా కలిగే ఆత్మీయ శుద్ధీకరణయా?

*(జవాబు : భౌతికంగా మన శరీరాలను నీటిలో కడగడంవల్ల మనం రక్షించబడమని పేతురు స్పష్టం చేశాడు. అయితే ఎవ్వరైతే దేవుని యెదుట శుద్ధమైన మనస్సాక్షి కలిగి ఉండి యేసు పునరుత్థానంలో పాలుపంచుకొంటారో వారు రక్షించబడతారని పేతురు చెప్పాడు. శుద్ధమైన మనస్సాక్షి ఉండాలంటే విశ్వాసం మరియు పశ్చాత్తాపం అవసరం యోహాను 3:16; అ॥కా॥ 2:38)*

**ఆది.కా.17:19-22లో** దేవుడు లోతును అతని కుమార్తెలను ఎలా రక్షించాడో, దేవదూతలు సొదొమ, గొమొఱ్ఱా పట్టణాలను నాశనం చేసినప్పుడు వారిని ఎలా తప్పించాడో చూడండి.

*(జవాబు : వారిని దేవదూతలు ఆ ప్రదేశం నుండి ఒక సురక్షితమైన ప్రదేశానికి పంపించారు.)*

**2 పేతురు 2:4-9లో** విశ్వాసులమైన మనలను దేవుడు ఆత్మీయ మరణం మరియు శాశ్వతమైన తీర్పు నుండి ఎలా రక్షిస్తాడో వివరించడానికి పేతురు ఉదాహరణగా ఉపయోగించిన రెండు సంఘటనలను చూడండి.

*(జవాబు : 1) దేవుడు ఒక గొప్ప జలప్రళయం నుండి నోవహును అతని కుటుంబాన్ని రక్షించడం 2) ఒక గొప్ప అగ్ని ప్రమాదం నుండి దేవుడు లోతును అతని కుటుంబాన్ని రక్షించడం)*

**నిర్గ.కా.14:21-31లో** దేవుడు ఇశ్రాయేలీయులను ఎలా రక్షించాడో చూడండి.

*(జవాబు : వారు తప్పించుకొని పోవడానికి వీలుగా ఆయన సముద్రాన్ని రెండు పాయలు చేశాడు. వారిని తరుముతూ వెంటాడి వచ్చిన ఐగుప్తు సైన్యాన్ని అదే సముద్రంలో ముంచేశాడు.)*

*తనయందు విశ్వాసముంచినప్పుడు యేసు ఎవరిని దేని నుండి రక్షించాడో క్రింది వాక్య భాగాల నుండి కనుక్కోండి.* **1) లూకా 7:36-50 :** పాపపూరిత ప్రజలను, **2) మత్తయి 4:23-25 :** రోగులను, **3) మార్కు 6:34-42 :** ఆకలిగొన్నవారిని, **4) మార్కు 5:1-15 :** దయ్యం పట్టిన వారిని, **5) లూకా 7:11-6 :** మరణించిన వారిని, **6) లూకా 17:12-19;** అపవిత్రులను.

*(జవాబు : 1) వారి పాపాలను ఆయన క్షమించాడు. 2) వారిని స్వస్థపర్చాడు. 3) కొద్ది ఆహారాన్ని ఆశీర్వదించి కొన్ని వేల మంది ఆకలి తీర్చాడు. 4) అపవిత్రాత్మల నుండి ఆయన వారిని విడుదల చేశాడు. 5) ఆయన మరణించిన కొందరిని తిరిగి సజీవులుగా చేశాడు. 6) తన యందు విశ్వాసముంచిన కుష్ఠురోగులను ఆయన శుద్ధులనుగా చేశాడు.)*

విశ్వాసులందరికీ యేసు ఏం చేస్తాడో, క్రింది వాక్యభాగాలలో చూడండి. **1) యోహాను 6:39-47, 2) మత్తయి 25:31-40, 3) 1 థెస్స.1:8-12 4) కొలస్సయులకు 2:15.**

*(జవాబు : 1) చనిపోయిన విశ్వాసులను వారి సమాధుల నుండి శాశ్వత జీవంలోకి లేపుతాడు. 2) ఆయన తిరిగి వచ్చినప్పుడు విశ్వాసులందరికి తగిన ప్రతిఫలమిస్తాడు. 3) రాబోయే దేవుని ఉగ్రత నుండి మనలను కాపాడుతాడు. 4) అపవిత్రాత్మశక్తుల నుండి)*

దేవుడు మనలను శాశ్వతంగా రక్షించాలంటే మనమేం చేయాలో ఈ వాక్య భాగాల నుండి కనుక్కోండి. **1) ఎఫెసి 2:8-10, 2) అ॥కా॥ 2:37-38, 3) 1 థెస్సలొనిక 1:3-10 4) హెబ్రీ 5:7-9.**

*(జవాబులు : 1) విశ్వాసముంచడం, 20 పశ్చాత్తాపం, 3) పరలోకం నుండి యేసు తిరిగి వచ్చేంత వరకు ఎదురు చూడడం, 4) యేసుకు లోబడడం.)*

**2. మీ జతపని వారితో కలిసి రాబోయే వారం కొరకు కార్యక్రమాలు తయారు చేసుకొండి.**

మీ సహవాసానికి వచ్చిన వారి ఇండ్లను దర్శించి రక్షణ పొందమని చెప్పండి.

రోగులను, నిరాశతో ఉన్నవారిని, అణచివేయబడిన వారిని దర్శించి, వారి సమస్యల నుండి వారిని కాపాడమని ప్రార్థించండి.

**3. మీ జతపని వారితో ఉలిసి రాబోయే ఆరాధన సమయం కొరకు కార్యక్రమాన్ని రూపొందించుకొండి.**

నోవహు కథ చెప్పండి. లేదా నాటికగా ప్రదర్శించండి.

అనేక, సమస్యల నుండి దేవుడు మనుషులనెలా రక్షించాడో వివరించండి. (పాఠం మొదటి భాగం చూడండి)

ఈనాడు కూడా ప్రజలు శాశ్వతమైన రక్షణనెలా పొందవచ్చో వివరించండి.

పిల్లలు తాము సిద్ధం చేసుకొన్న నాటికను ప్రదర్శించాలి. అలాగే వారు సిద్ధం చేసుకొన్న ప్రశ్నలను పెద్దలనడగాలి.

విశ్వాసులంతా చిన్నచిన్న గుంపులుగా ఏర్పడి తమ బంధువులు మరియు స్నేహితుల రక్షణ కొరకు ప్రార్థించాలి. మీ దేశంలో నిర్లక్ష్యానికి గురియైన వివిధ జాతుల ప్రజల రక్షణ కొరకు ప్రార్థించండి.

**కంఠత వాక్యం :** 1 పేతురు 3:21–23.

**ప్రభురాత్రి భోజనం :** పరిచయం చేయడానికి తమ ద్వారబంధాలమీద రక్తం ప్రోక్షించుకొన్న ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశంలో జ్యేష్ఠ సంతానాన్ని సంహరించిన మరణ దూత నుండి ఏ విధంగా రక్షించబడ్డారో వివరించండి. నిర్గమ 12:1–14. ఇప్పుడు ప్రభువైన యేసు రక్తంలో విశ్వాసముచడం ద్వారా మనమే విధంగా రక్షించబడతామో ప్రభురాత్రి భోజనం ద్వారా దానిలో ఏ విధంగా పాల్గొంటామో వివరించండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net